గుర్తింపు లేని పాఠశాలలపై

కఠిన చర్యలు

పరిగి, జూన్ 23 : ప్రభుత్వ గుర్తింపు లేకుండా పాఠశాలలు నడిపిస్తే కఠిన చర్యలు తప్పవని మండల విద్యాధికారి గోపాల్ పేర్కొన్నారు. సోమవారం పరిగి పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో మండల విద్యాధికారి జెడ్పీహెచ్ఎస్ నెం.1లో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు గుర్తింపు పత్రాలు, రికగ్నైజేషన్ ఈటీఆర్ కాపీ, అప్‌గ్రేడ్ అయినటువంటి పాఠశాలలలో అదనపు తరగతులు నిర్వహించడానికి అదనపు తరగతుల పర్మిషన్ ఉన్నట్లయితేనే అదనపు తరగతులు కొనసాగించాలని చెప్పారు. పాఠశాల ప్రాంగణాలలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు విక్రయించడం నేరమని చెప్పారు. ట్రేడ్ లైసెన్స్ గుర్తింపు పత్రాలు లేకుండా పాఠ్య పుస్తకాలు నోట్ బుక్కులు విక్రయించినట్లయితే షాపు యాజమాన్యాలపై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

ఉచితంగా కంది విత్తనాల పంపిణీ

కంది విత్తనాల బ్యాగులను రైతులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నవాబుపేట, జూన్ 23:జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో భాగంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య రైతులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేశారు. సోమవారం నవాబ్ పేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ కంది పంటను సాగు చేసుకోవడానికి ప్రభుత్వం ఉచితంగా కంది విత్తనాలను అందజేస్తుందని గుర్తు చేశారు. పంటను వేయాలనుకున్న ప్రతి రైతు కూడా విత్తనాల బ్యాగులను సద్వినియోగం చేసుకొని పంట వేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జ్యోతి, ఎమ్మార్వో బుచ్చయ్య, వివిధ క్లస్టర్ల ఏఈవోలు ఉన్నారు.

కొడంగల్: జాతీయ ఆహార భద్రత మిషన్ పథకంలో బాగంగా మండలంలోని రైతులకు 100% సబ్సిడీపై వ్యవసాయ అధికారులు రైతులకు విత్తనాల కిట్లు పంపిణీ చేశారు. సోమవారం ఏడీఏ శంకర్ రాథోడ్ గారు, ఏవో తులసి, ఏఈవోలు ఇస్సాక్‌హెరాల్డ్, శ్రీపతి రెడ్డి, దేవేందర్, అశ్వినిలు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి రైతులకు విత్తన కిట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఆహార భద్రత పథకంలో భాగంగా ఆహార ఉత్పత్తులను పెంచడం, పంట దిగుబడి మెరుగుపరచడం, ఆహార భద్రతను కాపాడుకున్నటం వంటి ప్రత్యేక ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. రూ.460 కందిపప్పు విత్తన కిట్లు మరియు రూ.40 రాగి విత్తన కిట్లు రైతులకు ఉచితంగా 100% సబ్సిడీతో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.విత్తన కిట్లను పొందాలనుకునే రైతులు తమ స్థానిక వ్యవసాయ విస్తరణాధికారిని సంప్రదించాలని సూచించారు. రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు పట్టా పాసుబుక్ జిరాక్స్ కాపీలను తీసుకువచ్చి తమ మొబైల్ నంబర్ ను జత చేసి అందించాలని పేర్కొన్నారు.

మర్పల్లి : మర్పల్లి మండలానికి 2025–26 సంవత్సరానికి గాను 440 ప్యాకెట్స్ ఉచిత కందులు అందుబాటులో ఉన్నాయని సోమవారం ఏవో శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 40 పాకెట్స్ డబ్ల్యూ ఆర్ జీఈ –97 రకం 400 ప్యాకెట్స్ ఎల్ ఆర్ జీ –52 రకం కందులు అందుబాటులో ఉన్నాయని, వీటిని తీసుకోవడానికి రైతులు పట్టా పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని వ్యవసాయ కార్యాల యంలో లేదా ఏఈఓలను సంప్రదించాలని సూచించారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని..

ప్రజా సంఘాల ఆందోళన

కులకచర్ల, జూన్ 23: కులకచర్ల మండల పరిధిలోని పుట్టపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం ప్రజాసంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు, వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కులకచర్ల పెద్ద గేటు చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి క్రిమినల్ కేసులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా పుట్టపహాడ్ గ్రామం నుంచి కులకచర్ల వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు గుడాల వెంకటేశ్, కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పరిగి నియోజకవర్గం దళిత సంఘాల నాయకులు రాములు, మాజీ ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, కులకచర్ల మాజీ సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డి, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఆందోళన కారణంగా సుమారు మూడు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. ఎలాంటి సంఘటనలు జరుగకుండా కులకచర్ల, దోమ ఎస్ఐలు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇదిలా వుండగా అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి కులకచర్ల ఎస్సై రమేశ్ ను ఆదేశించారు. సోమవారం ఫోన్ లో ఎస్సై తో మాట్లాడి అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు, సమీప గ్రామాల ప్రజలను విచారించి తక్షణమే దుండగులను పట్టుకోవాలని ఆదేశించారు. మహనుభావుల విగ్రహాల పట్ల ఇలాంటి చర్యలు చేయడం చట్ట విరుద్ధం అని ఇలాంటి చర్యలు సహించబోమని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసానికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మాలమహానాడు వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండు చేశారు.నిందితులను అరెస్టు చేయాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మాల మహనాడు జిల్లా కోశాధికారి రత్నం, జిల్లా అధికార ప్రతినిధి రాములు, జిల్లా సలహాదారులు ప్రేమ్‌కుమార్, వసంత్‌కుమార్, నర్సింహులు పాల్గొన్నారు.

పరిగి: కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం కుడిచేతి వేళ్లు ధ్వంసం చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ, ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, కొత్తూరు చంద్రయ్యలు డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరా ట సంఘం ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రఘురాం, బండి వెంకటయ్య రాంచంద్రి, ప్రశాంత్, రాము, ప్రభు, బాల్ రాజ్, బాలు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేయడాన్ని ఎల్‌హెచ్‌పీఎస్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవింద్‌నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

ధర్నా చేస్తున్న ప్రజాసంఘాలు , వివిధ పార్టీల నాయకులు

కఠినంగా శిక్షించాలి: మాజీ ఎమ్మెల్యే కొప్పుల

పరిగి, జూన్ 23 : కుల్కచర్ల మండలం పుట్టపహాడ్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే పట్టుకొని చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరం అని, ఈ ఘటనపై విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

మత్తుపదార్థలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై శంకర్

బషీరాబాద్, జూన్ 23 : మాదకద్రవ్యాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని బషీరాబాద్ ఎస్సై శంకర్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని నవల్గా జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తుపదార్థలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల అలవాటుతో జీవితాలు నాశనం అవుతాయన్నారు. మంచి ప్రవర్తనతో మెలగాలని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. చెడు వ్యసనాల జోలికి పోమని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పది ఇసుక డంపులు స్వాధీనం

దోమ, జూన్ 22 : మండల పరిధిలోని ఉదన్ రావుపల్లి గ్రామానికి చెందిన తొమ్మిది మంది అనుమతులు లేకుండా తమ పొలాల దగ్గర పది ఇసుక డంపులను నిల్వ చేయగా పోలీసులు గుర్తించి రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఇసుక అక్రమ నిల్వలపై రెవెన్యూ అధికారులు పంచనామా నిర్వహించారు. ఇసుకను బహిరంగ వేలం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై ఆనంద్‌కుమార్ ఆర్ఐ సుదర్శన్ సిబ్బంది పాల్గొన్నారు

వికారాబాద్,జూన్ 23: కటింగ్ షాపులను నాయి బ్రాహ్మణులే నడిపించాలని నాయి బ్రాహ్మణుల సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రమేశ్ తెలిపారు. ఇతరులు ఇందు కోసం ప్రయత్నించడం సరికాదని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కలిసి సమస్యను విన్నవించామన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లు పంపిణీ



బొంరాస్ పేట, జూన్ 23 : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్‌రెడ్డి, ఎంపీడీవో వెంకన్‌గౌడ్ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.మండల వ్యాప్తంగా సోమవారం 233 కుట్టుమిషన్లను లబ్ధిదారులకు అందించామన్నారు. అనంతరం కొత్తూరు గ్రామ పరిధిలోని గంగంబావి తండా, దుప్చర్లలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధి దారుల ఇండ్ల నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమం నిర్వహిం చారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించారు.పార్టీ అధ్యక్షుడు నర్సింహులు గౌడ్, రామచంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, అంజిరెడ్డి, కిష్టప్ప, బీంరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



కులకచర్ల, జూన్ 23: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేవిధంగా చూస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ అన్నారు. సోమవారం చౌడాపూర్ మండల పరిధిలోని భజ్యానాయక్ తండా, కన్మన్ కాల్వ, కిష్టంపల్లి గ్రామ పంచాయ తీలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి, లబ్దిదారులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్ శర్మ , ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శివరామ్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్, సుదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాము, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, రమేశ్, దశరథం పాల్గొన్నారు.

స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా కమిటీ ఎన్నిక


జిల్లా అధ్యక్షుడు రాజేశ్‌కు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్

పరిగి, జూన్ 23: స్వేరోస్ నెట్‌వర్క్ వికారాబాద్ జిల్లా కమిటీని సోమవారం పరిగిలో ఎన్నుకున్నారు. స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్నాపూర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరిగిలోని ఎస్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో వికారాబాద్ స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడిగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ (మర్పల్లి), ఉపాధ్యక్షుడిగా ముకుంద, నరేందర్, రాజు, అధికార ప్రతినిధిగా బిచ్చన్న, కోశాధికారిగా రాజేందర్, సంయుక్త కార్యదర్శులుగా నర్సింహులు బాపురం, యాదయ్య, విజయేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా శ్రీనివాస్, విజయ్, బందెయ్య, కార్యవర్గ సభ్యులుగా రమేశ్, వెంకట ప్రసాద్, సుధాకర్, సాంస్కృతిక కమిటీ మెంబర్ గా వెంకట్ సాలేటి, మీడి యా కన్వీనర్ గా శ్రావణ్, సలహాదారుగా చరక సత్తయ్యలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ బోడ వెంకటేశ్, ఎన్నికల అధికారి పగిడిగోముల మహిపాల్ , సలహాదారులు అంతిగారి సురేందర్ కుమార్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,ఆనంద్. బంగారు గళ్ల వినోద్ కుమార్, నర్సింహులు, బొంపల్లి భీమన్న, సుధాకర్, సుదర్శన్ , శ్రీనివాస్, నర్సింహులు, గట్టుపల్లి నర్సింహులు, శేఖర్ , సింగం , నీల్ రాజ్, రామాంజనేయులు. కృష్ణ . నర్సింహులు వెంకట ప్రసాద్, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండల రైతులకు 'రైతు భరోసా' కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న పాండు యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు

బడంగ్‌పేట్, జూన్ 23: రంగారెడ్డి జిల్లాలో 9 మండలాలకు రైతు భరోసా ఇవ్వని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పీఏసీఎస్ చైర్మన్, హైదరాబాద్, రంగారెడ్డి డీసీఎంఎస్ డైరెక్టర్ మంచె పాండు యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ డి.వెంకటేశ్వర రెడ్డి హెచ్చరించారు. మహేశ్వరం మండల రైతుల పక్షాన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాలోని 9 మండలాల రైతులకు రైతు బంధు, భరోసా నిధులు మంజూరు చేస్తూ జీఓ విడుదలకు ఆదేశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే మండల రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకపోతే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులను గ్రామాలలో తిరగనివ్వబోమని హెచ్చరించారు. మహేశ్వరం మండలంలో రైతులు వ్యవసాయం చేయడం లేదని, అంతా రియల్ ఎస్టేట్ వ్యాపారం నడుస్తోందని ముఖ్యమంత్రి భావించడం బాధాకరమన్నారు. వ్యవసాయం చేస్తున్న రైతులను గుర్తించి రంగారెడ్డి జిల్లాలో ఉన్న తొమ్మిది మండలాల రైతులకు రైతు భరోసా వచ్చే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తామన్నారు. రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందన్నారు. ప్రభుత్వం తప్పుడు ఆలోచనలను వెనక్కి తీసుకొని నిజమైన రైతులకు రైతు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఏ. ప్రభాకర్, మాజీ చైర్మన్ అంబయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కోర్టు తీర్పు ప్రకారం ఆ వాహనాలకు వేలంపాట

వికారాబాద్, జూన్ 23.. ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్, సైకోటోఫిక్ సస్ ప్టే ర్స్ క్రైమ్ లో భాగమైన వాహనాలకు కోర్టు తీర్పు ప్రకారం వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రాఘువీణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాట వికారాబాద్ పట్టణంలోని ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహిస్తామన్నారు. అన్ని వాహనాలు చట్ట పరమైన మార్గదర్శకాలకు అనుగుణంగా స్క్రాపింగ్ ప్రక్రియలో ఉన్నాయన్నారు. ఆసక్తి ఉన్నవారు వేలంపాటలో పాల్గొనాలన్నారు. కోర్టు ఆదేశాలు మేరకు స్వాధీనం చేసుకున్న వాహనాలకు మాత్రమే వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జూన్ 23: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆస్మాన్ ఘ డ్ సబ్ డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో మంగవారం విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు అస్మాన్ ఘడ్ డీఈ విష్ణు వర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఆర్య సమాజ్, 11కేవీ ధోబీఘాట్, 11కేవీ ఆంధ్రా బ్యాంక్ కాలనీ, 11కేవీ మూత్రుజా నగర్, 11కేవీ ఆశ్రఫ్ నగర్, 11కేవీ డైలాండ్, 11కేవీ ఈది బజార్ ఫీడర్ల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, 11కేవీ ఏసీపీ ఆఫీస్, 11కేవీ ఏకలవ్య నగర్, 11కేవీ శంకేశ్వర్ బజార్, 11కేవీ పూర్ణోదయ కాలనీ, 11కేవీ సదత్ నగర్, 11కేవీ బడా బజార్, 11కేవీ జయ నగర్, 11కేవీ జ్యోతి బాగ్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

చంపాపేట, జూన్ 23: చంపాపేట డివిజన్ కర్మన్ ఘాట్ క్రాంతి నగర్‌లో కాలనీవాసులు నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సహకారం అందిస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. కాలనీవాసుల కోరిక మేరకు ఎమ్మెల్యే సోమవారం అక్కడికి వెళ్లి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు గతంలో తమ కాలనీ అభివృద్ధిలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. అదేవిధంగా తమ కాలనీకి మరికొన్ని కెమెరాలు ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. అంతేకాకుండా తాము నిర్మించుకుంటున్న ఆలయ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి మాట్లాడుతూ, కాలనీలో మరిన్ని సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటంతో పాటు, ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి, చీర శ్రీనివాస్, ఎల్బీ నగర్ యువజన విభాగం అధ్యక్షుడు రవి ముదిరాజ్, చంపాపేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజ్ కుమార్ రెడ్డి, కాలనీవాసులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

మలక్‌పేట, జూన్ 23: హైదరాబాద్ జిల్లాలో విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కలెక్టర్ హరిచందన దాసరి సూచించారు. జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్‌టీఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎస్. శ్రీనాథ్, డాక్టర్ ఎన్.విజయభాస్కర్ కలెక్టర్ హరిచందనను మర్యాదపూర్వకంగా కలిసి మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హైదరాబాద్ జిల్లాలో విద్యాభివృద్ధికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. విద్యారంగానికి ప్రభు త్వం ఇతోధికంగా కృషి చేస్తుందని, దానికి ఉపాధ్యాయుల సంపూర్ణ సహాయ, సహకారాలు ఎంతో అవసరమన్నారు. హైదరాబాద్ జిల్లాలో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఆమె సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

ఓపెన్ జిమ్‌లకు పర్యవేక్షణ కరవు

కదులుతున్న బేస్‌లు.. ప్రమాదాల బారిన ప్రజలు

మన్సూరాబాద్, జూన్ 23: ఆరోగ్యాల పరిరక్షణ కోసం కాలనీలలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ప్రజలు ప్రతి నిత్యం వ్యాయామం చేసుకునేందుకు ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ల నిర్వాహణను సంబంధిత అధికారులు గాలికి వదిలేశారు. జిమ్ పరికరాలు ఏర్పాటు చేసిన బేస్‌లు కదులుతుండటంతో ఒక్కొక్కటిగా ఒక పక్కకు ఒరిగిపోతున్నాయి. జిమ్ చేసే సమయంలో ఒక్కసారిగా ఒకవైపునకు పరికరాలు వంగి పోతుండటంతో ప్రజలు గాయాల బారినపడుతున్నారు. దీంతో ఓపెన్ జిమ్ పరికరాలు తీసి పక్కకు వేసే పరిస్థితులు నెలకొన్నాయి. నిరుపయోగంగా మారుతున్న ఓపెన్ జిమ్‌ల పర్యవేక్షణను అధికారులు పట్టించుకోకపోవడం వలన లక్షలాదది రూపాయల ప్రజాధనం వృథాగా పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలో 2023వ సంవత్సరం అక్టోబర్ మాసంలో సుమారు రూ. 12 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంతో పురుషులతో సహ మహిళలు ఎంతో ఉత్సాహంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళ జిమ్ చేయడాన్ని అలవర్చుకున్నారు. కానీ కొన్ని రోజులకే జిమ్ పరికరాలను ఏర్పాటు చేసిన బేస్ కదిలిపోయి పరికరాలు ఒకవైపునకు ఒరిగి పోవడం ప్రారంభమయ్యాయి. జిమ్ చేసే సమయంలో ఒక్కసారిగా ఒకవైపునకు ఒరుగుతుండటంతో ప్రజలు ప్రమాదాల బారినపడుతున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లు నిరుపయోగంగా మారుతున్నాయి. జీహెచ్ఎంసీ నిధులతో ఓపెన్ జిమ్‌ను నెలకొల్పిన ఏజెన్సీలు ఐదు సంవత్సరాల పాటు వాటి నిర్వాహణను చూసుకోవల్సి ఉంటుంది. సుమారు రెండు సంవత్సరాల క్రితం సహారాస్టేట్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ఎలాగా పని చేస్తుంది.. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా అనే విషయాన్ని ఏజెన్సీ వారు పరిశీలించలేదు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలనే ఏజెన్సీ వారు ఓపెన్ జిమ్‌ల నిర్వాహణను గాలికి వదిలిలేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.


సహారాస్టేట్స్‌కాలనీలో ఓపెన్ జిమ్‌ను పరిస్థితిని వివరిస్తున్న ప్రజలు

మా దృష్టికి రాలేదు...

ఓపెన్ జిమ్‌ల నిర్వాహణపై ఏఈ స్వప్నను వివరణ కోరగా.. సహారాస్టేట్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు దెబ్బతిన్న విషయం తమ దృష్టికి రాలేదని తెలిపారు. వెంటనే విషయాన్ని ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసిన ఏజెన్సీకి తెలియజేసి మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. ఐదు సంవత్సరాల పాటు ఓపెన్ జిమ్‌ల నిర్వాహణను చూసుకోవల్సిన బాధ్యత ఏజెన్సీలపై ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా ఓపెన్ జిమ్ పరికరాలు దెబ్బతింటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

సహారాస్టేట్స్‌కాలనీలో ఓపెన్ జిమ్ పరికరం బేస్ కదలిపోవడంతో తీసి పక్కకు పడేసిన దృశ్యం

ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేయాలి

కందుకూరు, జూన్ 23 : విధుల్లో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఎండీఓ ప్రత్యేక అధికారి సరిత తెలిపారు. మండల పరిధిలోని కొత్తగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రామసభలో పాల్గొని ఆమె మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన వారు ఈనెల 25వ తేదీ లోపు నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. లేనిపక్షంలో రద్దు చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. వారం రోజులు పాటు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ పక్కా భవనం లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, 1991లో నిర్మించిన బీసీ కమిటీ హాల్లో కొనసాగడం పట్ల పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అందుకోసం అమెజాన్ సంస్థ అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించడం కోసం ముందుకు వచ్చిందని, గ్రామస్తులందరితో పాటు వివిధ పార్టీల నాయకులు సమష్టిగా స్థలం చూపినట్లయితే నిర్మాణ పనులను చేపట్టడానికి ముందుకు వస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులందరికీ ఆమోదయోగ్యంగా ఉన్నచోట నిర్మిస్తామని తెలిపారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండొద్దని పేర్కొన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని వివరించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ నేరెళ్ల రాజు తండ్రి కీ॥శే॥ నేరెళ్ల క్రిష్ణయ్య, గ్రా॥ పోతుగల్, మం॥ షాబాద్, జిల్లా॥ రంగారెడ్డి వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఈ యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - గ్రా॥ పోతుగల్, మం॥ షాబాద్, జిల్లా ॥ రంగారెడ్డి, పోతుగల్ గ్రామ పంచాయితి పరిధిలో గల సర్వే నెం.187, 188 లో ప్లాటు నం.7/నార్త్ పార్ట్, 100 చదరపు గజముల ప్లాటు కలదు.
హద్దులు : - ఉత్తరము: ప్లాటు నెం.6, **దక్షిణము :** ప్లాటు నం.7/ సౌత్‌పార్ట్, **తూర్పు :** ప్లాటు నం.21, **పడమర :** చేవెళ్ల నుండి షాబాద్ P.W.Dరోడ్డు,
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, విస్లావత్ బద్రు తండ్రి గోపాల్, గ్రా॥ ఈర్లవాగు తాండ, చౌడపూర్ మండలము, జిల్లా॥ వికారాబాద్ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఈ యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - గ్రా॥ ఈర్లవాగుతాండ, మం॥ చౌదర్‌పూర్, జిల్లా॥ వికారాబాద్‌లో ఇం.నెం.1-1 A73, 168.88 గజముల గృహము కలదు.
హద్దులు : - ఉత్తరము: రోడ్డు, **దక్షిణము :** లక్ష్మణ్ ఇల్లు, **తూర్పు :** రాజు ఇల్లు, **పడమర :** బామిడి బాయి ఇల్లు.
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ మహమ్మద్ యూసుఫుద్దీన్ తండ్రి మహమ్మద్ కలీముద్దీన్, గ్రా॥ ఫరూఖ్‌నగర్, మం॥ ఫరూఖ్‌నగర్, జిల్లా॥ రంగారెడ్డి వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాదించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఈ యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.
ఆస్థి షెడ్యూల్ : - తిరుమల కాలనీ, షాద్‌నగర్, మం॥ ఫరూఖ్‌నగర్, జిల్లా॥ రంగారెడ్డి లో సర్వే నం.271, L.P.No.225/82 లో 80 చదరపు గజములు ఖాళీ ప్లాటు కలదు.
హద్దులు : - ఉత్తరము: 33 ఫీట్ల రోడ్డు, **దక్షిణము :** ఓపెన్ ప్లాటు, **తూర్పు :** మహమ్మద్ కలీముద్దీన్ ప్లాటు, **పడమర :** సర్వేనెం.270
బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189